RNI NO:APTEL /2023/90201

# రాజధాని వాయిస్

తెలుగు దినపత్రిక

web : www.rajadhanivoice.in
rajadhanivoicedaily@gmail.com

రాజధాని వాయిస్ TELUGU DAILY
విలేఖరులు కావలెను
రాజధాని వాయిస్ తెలుగు దినపత్రికలో కొనసాగుటకు గుంటూరు,పల్నాడు,జిల్లాలలో స్టాఫర్లు నియోజకవర్గాలకు ఇంచార్జులు మరియు మండలాల వారీగా విలేఖరులు కావలెను ఆసక్తి గలవారు సంప్రదించగలరు.
9030343195
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

సంపుటి : 02 | సంచిక : 276 | 28 శుక్రవారం ఆగస్టు 2026 | ఎడిటర్ : పాగళ్ల పూర్ణచంద్రరావు | పేజీలు : 4 | వెల : రూ.1/-

# హిమాలయాన్ని కుదిపేసిన నేపాల్ మహావిపత్తు


**- 168 మందికి పైగా మృతి.. వేలాది మంది గల్లంతు**
**- హిమనదం కూలిపోవడంతో విరుచుకుపడ్డ జలప్రళయం**
**- కైలాస్ యాత్రికులు, విదేశీ పర్యాటకుల ఆచూకీ కోసం గాలింపు**
**- మరో వరద ముప్పుపై అధికారుల హెచ్చరిక**



**ఖాట్మండు, ఆగస్టు 27 :** నేపాల్–టిబెట్ సరిహద్దు ప్రాంతాన్ని అతలాకుతలం చేసిన భారీ ఆకస్మిక వరదలు అపూర్వ విధ్వంసాన్ని సృష్టించాయి. హిమాలయాల్లోని ఒక భారీ హిమనదం కూలిపోవడంతో ఏర్పడిన నీరు, బురద, రాళ్ల ప్రవాహం భోటే కోషి, త్రిశూలీ నదీ పరివాహక ప్రాంతాలపై విరుచుకుపడింది. తాజా సమాచారం ప్రకారం మృతుల సంఖ్య 165 నుంచి 168 మధ్యకు చేరుకోగా, 1,300 నుంచి 1,500 మంది వరకు ఇంకా గల్లంతైనట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. నేపాల్ చరిత్రలో ఇటీవలి కాలంలో సంభవించిన అత్యంత ఘోర ప్రకృతి విపత్తుల్లో ఇది ఒకటిగా నిలిచింది. బుధవారం ఉదయం స్థానిక కాలమానం ప్రకారం సుమారు 8:40 గంటల సమయంలో ఈ విపత్తు సంభవించింది. మొదట భూకంపం వచ్చినట్లు భావించిన అధికారులు, అనంతర పరిశీలనలో ఇది హిమనదం కుప్పకూలడం వల్ల జరిగిన భారీ శిథిల ప్రవాహమని నిర్ధారించారు. వేల టన్నుల మంచు, రాళ్లు, మట్టి ఒక్కసారిగా లోయల్లోకి దూసుకెళ్లడంతో నదుల్లో జలప్రవాహం అమాంతం పెరిగి దిగువ ప్రాంతాలను ముంచెత్తింది. సీసీటీవీ దృశ్యాల్లో బహుళ అంతస్తుల భవనాల ఎత్తుకు సమానంగా బురద, నీటి గోడ దూసుకురావడం ▶▶2

# అమరావతి నిర్మాణ పనులపై సీఎం సమీక్ష

**– సీఆర్డీఏ 65వ అథారిటీ సమావేశం నిర్వహణ**
**– రాజధాని అభివృద్ధి పనుల పురోగతిపై చర్చ**
**– కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులతో సమీక్ష**
**– వేగవంతంగా పనులు పూర్తి చేయాలని ఆదేశాలు**
**– ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**



**రాజధాని వాయిస్ అమరావతి, ఆగస్టు 27 :** ఆంధ్రప్రదేశ్ రాజధా ని అమరావతి అభివృద్ధి పనుల పురోగతిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఏపీసీఆర్డీఏ 65వ అథారిటీ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో రాజధాని ప్రాంతంలో కొనసాగుతున్న వివిధ నిర్మాణ పనుల స్థితిగతులు, ప్రాజెక్టుల అమలు వేగం, భవిష్యత్ కార్యాచరణపై సమగ్రంగా చర్చించారు. సమావేశానికి మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పీ. నారాయణ, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్, సీఆర్డీఏ కమిషనర్ విజయ్ ▶▶2

# నేపాల్ వరదలు: ఏపీ యాత్రికులపై లోకేష్ ఆరా



**రాజధాని వాయిస్ అమరావతి, ఆగస్టు 27:** నేపాల్‌లో సంభవించిన భారీ వరదల్లో చిక్కుకున్న ఆంధ్రప్రదేశ్ యాత్రికుల క్షేమ సమాచారంపై రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న తెలుగు రాష్ట్రాల యాత్రికుల పరిస్థితిపై వివరాలు తెలుసుకుంటూ, వారి భద్రతకు సంబంధించిన అంశాలను అధికారులతో చర్చించారు. యాత్రికుల కుటుంబ సభ్యుల్లో నెలకొన్న ఆందోళనను దృష్టిలో ఉంచుకుని ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరించాలని సూచించారు. ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన్ అధికారులు అందించిన సమాచారం ప్రకారం, వరదల్లో చిక్కుకున్న వారిలో ▶▶2

# దేశంలో క్రీడలకు కొత్త దిశ చూపిన ఘనత ప్రధాని మోదీది: కేంద్ర మంత్రి పెమ్మసాని



**రాజధాని వాయిస్ న్యూఢిల్లీ, ఆగస్టు27:** దేశంలో క్రీడలకు కొత్త దిశ చూపిన ఘనత ప్రధాని నరేంద్ర మోదీదని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖల సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. గురువారం న్యూఢిల్లీలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. 2014 తర్వాత క్రీడారంగంలో వ్యవస్థీకృత సంస్కరణలు జరిగాయని వివరించారు. ప్రతిభ గుర్తింపు, యాంటీ డోపింగ్ చట్టాలతో క్రీడలకు ఊతం లభించినట్లు అయిందన్నారు. గుంటూరులో రూ.14 కోట్లతో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టామని చెప్పారు. క్రీడా బడ్జెట్‌లో కేటాయింపులు రూ.2 వేల నుంచి రూ.4 వేల కోట్లకుపైగా పెంచినట్లు తెలిపారు.వచ్చే ఐదేళ్లలో రూ.25 వేల కోట్లతో క్రీడా మౌలిక సదుపాయాల లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి పెమ్మసాని పేర్కొన్నారు. ఒలింపిక్ స్థాయి శిక్షణా కేంద్రాల ఏర్పాటే కేంద్ర ప్రభుత్వ విజన్‌కు నిదర్శనమని అన్నారు. 2030 కామన్వెల్త్, 2036 ఒలింపిక్స్ లక్ష్యంగా కేంద్రం ప్రణాళికలు రూపొందించిందని తెలిపారు. యువతతో సంభాషణ ద్వారా వారి అవసరాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. గత పదేళ్లలో భారత్ పతకాల పెరుగుదలకు యువతలో పెరిగిన ఆత్మవిశ్వాసమే కారణమని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వివరించారు.

# భారత్--కెనడా ఆర్థిక సహకారంపై కీలక చర్చలు

**– కెనడా చెల్లింపుల సంస్థ అధిపతితో కేంద్ర మంత్రి భేటీ**
**– భారత్ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ విశేషాల వివరణ**
**– సరిహద్దులు దాటి చెల్లింపుల అనుసంధానంపై దృష్టి**
**– రెండు దేశాల భాగస్వామ్యానికి కొత్త అవకాశాల అన్వేషణ**



టొరంటో, రాజధాని వాయిస్ : కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం టొరంటోలో కెనడా చెల్లింపుల వ్యవస్థకు సంబంధించిన సంస్థ అధ్యక్షురాలు, ప్రధాన కార్యనిర్వాహక అధికారి సుసాన్ హాకిన్స్‌ను కలిశారు. ఈ సందర్భంగా రెండు దేశాల మధ్య ఆర్థిక సహకారం, డిజిటల్ చెల్లింపుల రంగంలో భాగస్వామ్యం, సాంకేతిక ఆధారిత ఆర్థిక సేవల విస్తరణపై ▶▶2

# ‘నో మైనింగ్ జోన్’గా పంచధారల కొండ

**రాజధాని వాయిస్ అనకాపల్లి, ఆగస్టు 27** :పర్యావరణ పరిరక్షణ, చారిత్రక సంపద రక్షణే ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక చారిత్రాత్మక నిర్ణయాన్ని తీసుకుంది. అనకాపల్లి జిల్లాలోని ఆధ్యాత్మిక, చారిత్రక ప్రాధాన్యత కలిగిన పంచధారల కొండల ప్రాంతాన్ని అధికారికంగా ‘నో మైనింగ్ జోన్’గా ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఈ కొండల పరిసరాల్లో ఎలాంటి తవ్వకాలు, క్వారీ పనులకు ఆస్కారం లేకుండా పూర్తి నిషేధం అమలులోకి వచ్చింది.ఈ ప్రాంతంలో మైనింగ్ తవ్వకాల వల్ల జీవవైవిధ్యంతో పాటు ప్రసిద్ధ పురాతన క్షేత్రమైన శ్రీ ఉమా ధర్మలింగేశ్వర స్వామి దేవాలయానికి, అక్కడి సహజ సిద్ధమైన పుణ్యతీర్థ జలధారలకు తీవ్ర ముప్పు వాటిల్లుతోందని స్థానిక ప్రజలు, పర్యావరణవేత్తల నుంచి పెద్ద ఎత్తున అభ్యంతరాలు, ఫిర్యాదులు వెల్లువెత్తాయి. దీనిపై ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రత్యేక విచారణకు ఆదేశించింది. తవ్వకాల వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతినడమే కాకుండా చారిత్రక కట్టడాలకు హాని జరుగుతోందని నిర్ధారించిన అధికారులు మైనింగ్ పనులను అడ్డుకున్నారు.ప్రకృతి వనరులను కాపాడడంలో భాగంగా ఆ ప్రాంతంలో గతంలో మంజూరు చేసిన సుమారు 2.153 హెక్టార్ల క్వారీ లీజు అనుమతులను ప్రభుత్వం తక్షణమే రద్దు చేసింది. కొండల సహజ రూపురేఖలు, జీవవైవిధ్యం దెబ్బతినకుండా ఉండేందుకు ప్రభుత్వం తీసుకున్న ఈ



సంచలన నిర్ణయం పట్ల స్థానిక భక్తులు, పర్యావరణ ప్రేమికులు తీవ్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నేతన్న సేవ అమలుపై మంత్రి సమీక్ష

**– ధర్మవరంలో అధికారులతో సమావేశం – లబ్ధిదారులకు పథకం చేరికపై వివరాల సేకరణ – పెండింగ్ దరఖాస్తుల కారణాలపై ఆరా**
**– చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబాటు**



**శ్రీ సత్యసాయి జిల్లా, ఆగస్టు 27 రాజధాని వాయిస్ :** ధర్మవరంలోని ఎన్డీఏ కార్యాలయంలో ‘నేతన్న సేవ’ పథకం అమలుపై మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆర్డీవో, చేనేత జౌళి శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో పథకం అమలు పురోగతి, లబ్ధిదారులకు అందుతున్న ప్రయోజనాలపై అధికా రులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ‘నేతన్న సేవ’ పథకానికి అర్హులైన చేనేత కార్మికుల్లో ఎంతమందికి సాయం అందిందనే అంశంపై మంత్రి సమగ్ర వివరాలు సేకరించారు. ఇంకా ఎంతమంది అర్హులకు ప్రయోజనం అందలేదని, దానికి గల కారణాలు ▶▶2

# మంగళగిరిలో మోడరన్ రైతు బజార్..

**శంకుస్థాపన చేసిన మంత్రి లోకేశ**
**5.90 ఎకరాల్లో రూ.18.55 కోట్ల వ్యయంతో మోడరన్ రైతు బజార్ నిర్మాణం**



**మంగళగిరి, ఆగస్టు 27రాజధాని వాయిస్** : దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మంగళగిరిని తీర్చిదిద్దేం దుకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో వేగంగా అడుగులు పడుతున్నాయి. మంగళగిరి పట్టణం నిడమర్రు రైల్వే గేట్ వద్ద ఆధునిక హంగులతో మోడరన్ రైతు బజార్ నిర్మాణ పనులకు గురువారం విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ భూమిపూజ, శంకుస్థాపన చేశారు. ముందుగా నిడమర్రు రోడ్డులోని శంకుస్థాపన ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్ కు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు ఘనస్వాగతం పలికారు. ▶▶2

# హెచ్‌పీవీ వ్యాక్సిన్ పంపిణీలో ఆంధ్రప్రదేశ్ 98.47% పురోగతి

**రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**



**అమరావతి, ఆగస్టు 27 :** హెచ్‌పీవీ వ్యాక్సిన్ పంపిణీలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 98.47 శాతం పురోగతి సాధించిందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణలో భాగంగా 14--15 ఏళ్ల మధ్య వయసున్న బాలికలకు ఉచితంగా ఈ టీకాను అందిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ ఏడాది మార్చి నాటికి రాష్ట్రంలో 14 ఏళ్లు నిండిన, 15 ఏళ్లు దాటని బాలికలు 3,45,377 మంది ఉన్నారని తెలిపారు. గురువారం మధ్యాహ్నం నాటికి వారిలో 3,40,108 మందికి వ్యాక్సిన్ అందించినట్లు వెల్లడించారు. మిగిలిన 5,269 మంది బాలికలకు ఆగస్టు 31లోగా టీకా అందించేలా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. హెచ్‌పీవీ వ్యాక్సిన్‌పై తొలినాళ్లలో ఉన్న అపోహలను విస్తృత అవగాహన కార్యక్రమాల ద్వారా తొలగించడంతో తల్లిదండ్రులు తమ కుమార్తెలకు టీకా వేయించేందుకు ముందుకు వచ్చారని ▶▶2

# భారత్--కెనడా ఆర్థిక సహకారంపై కీలక చర్చలు

విస్తృతంగా చర్చించారు. భారత్‌లో అమలవుతున్న డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని నిర్మలా సీతారామన్ తెలిపారు. బలమైన బ్యాంకింగ్ వ్యవస్థకు తోడుగా డిజిటల్ ప్రజా మౌలిక వసతులు అందుబాటులో ఉండటం వల్ల సురక్షితమైన, వేగవంతమైన, సమగ్ర ఆర్థిక సేవలు కోట్లాది మందికి చేరుతున్నాయని వివరించారు. ఈ వ్యవస్థ ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజలు సైతం సులభంగా ఆర్థిక లావాదేవీలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.భారత్‌లో చెల్లింపుల రంగంలో జరిగిన విప్లవాత్మక మార్పులు, తక్షణ నగదు బదిలీ వ్యవస్థలు, ప్రజలకు అందుబాటులో ఉన్న సాంకేతిక సేవల గురించి కూడా ఆమె వివరించారు. తక్కువ వ్యయంతో, అధిక భద్రతతో నిర్వహిస్తున్న డిజిటల్ లావాదేవీలు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. భారత్, కెనడా దేశాల మధ్య బలమైన ఆర్థిక సంబంధాలు, ప్రజల మధ్య ఉన్న అనుబంధాన్ని కేంద్ర మంత్రి ప్రస్తావించారు. ముఖ్యంగా కెనడాలో నివసిస్తున్న భారతీయుల ద్వారా జరిగే భారీ నగదు బదిలీల కారణంగా రెండు దేశాల మధ్య సరిహద్దులు దాటి డిజిటల్ చెల్లింపుల అనుసంధానం మరింత ప్రాధాన్యం సంతరించుకుందని తెలిపారు. ఈ రంగంలో పరస్పర సహకారానికి మంచి అవకాశాలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. అంతర్జాతీయ ఆర్థిక సేవలు, ఆర్థిక సాంకేతిక రంగాలకు కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న గుజరాత్‌లోని అంతర్జాతీయ ఆర్థిక సేవల కేంద్రం గురించి కూడా నిర్మలా సీతారామన్ వివరించారు. ఈ కేంద్రం ద్వారా రెండు దేశాల మధ్య పెట్టుబడులు, ఆర్థిక సేవలు, సాంకేతిక ఆధారిత వ్యాపారాల విస్తరణకు కొత్త అవకాశాలు లభిస్తాయని చెప్పారు. ఈ సమావేశం భారత్--కెనడా మధ్య ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కీలకంగా నిలిచిందని విశ్లేషకులు భావిస్తున్నారు. డిజిటల్ చెల్లింపులు, ఆర్థిక సాంకేతికత, అంతర్జాతీయ ఆర్థిక సేవల రంగాల్లో సహకారాన్ని మరింత విస్తరించేందుకు ఇరు దేశాలు ఆసక్తి చూపుతున్న నేపథ్యంలో ఈ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది.

# నేతన్న సేవ అమలుపై మంత్రి సమీక్ష

ఏమిటో అధికారులను ప్రశ్నించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిస్థితిపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు.అర్హత కలిగిన ప్రతి చేనేత కార్మికుడికి ఈ పథకం ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఇప్పటికే చేనేత, జౌళి శాఖ మంత్రి సవితమ్మ, శాఖ ప్రధాన కార్యదర్శి, కమిషనర్, జిల్లా కలెక్టర్‌లతో చర్చించినట్లు తెలిపారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు పనిచేయాలని సూచించారు. చేనేత రంగం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తోందని మంత్రి పేర్కొన్నారు. చేనేత కార్మికుల జీవనోపాధి మెరుగు పడేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ఈ పథకాల ద్వారా నేతన్నల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యమని వివరించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. పథకాల అమలులో నిర్లక్ష్యానికి తావులేకుండా చూడాలని సూచించారు. కూటమి ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమానికి పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని మంత్రి సత్యకుమార్ యాదవ్ పునరుద్ఘాటించారు. నేతన్నల అభ్యున్నతి కోసం మరిన్ని చర్యలు చేపడుతూ వారి జీవన ప్రమాణాల పెంపుకు కృషి చేస్తామని తెలిపా రు. సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొని పథకం అమలుపై నివేదికలు సమర్పించారు.

# హిమాలయాన్ని కుదిపేసిన నేపాల్ మహావిపత్తు



కనిపించడం విపత్తు తీవ్రతను తెలియజేస్తోంది. రసువా, నువాకోట్, ధాదింగ్ జిల్లాలు అత్యధికంగా ప్రభావితమయ్యాయి. పలు గ్రామాలు పూర్తిగా నేలమట్టమయ్యాయి. కనీసం 19 వంతెనలు, 40 కిలోమీటర్లకు పైగా రహదారులు కొట్టుకుపోయాయి. జలవిద్యుత్ ప్రాజెక్టులు ధ్వంసమవడంతో విద్యుత్ సరఫరా దెబ్బతింది. అనేక ప్రాంతాల్లో కమ్యూనికేషన్ వ్యవస్థలు నిలిచిపోయాయి. కొన్ని గ్రామాలు పూర్తిగా బాహ్య ప్రపంచంతో సంబంధాలు కోల్పోయినట్లు అధికారులు తెలిపారు. వేలాది కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి. గల్లంతైన వారిలో విదేశీ పర్యాటకులు, కైలాస్ మానససరోవర్ యాత్రికులు పెద్ద సంఖ్యలో ఉన్నారు. నేపాల్ అధికారుల వివరాల ప్రకారం వందలాది విదేశీయుల ఆచూకీ ఇంకా లభించలేదు. భారతీయులు, అమెరికన్లు, బ్రిటన్, ఆస్ట్రేలియా, దక్షిణ కొరియా, కెనడా, మలేషియా తదితర దేశాల పౌరులు గల్లంతైన వారి జాబితాలో ఉన్నారు. భారత విదేశాంగ శాఖ పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తుండగా, నేపాల్‌లోని భారత రాయబార కార్యాలయం అత్యవసర సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసింది. దాదాపు 300 మంది భారతీయులు గల్లంతైన వారిలో ఉన్నట్లు నేపాల్ విదేశాంగ మంత్రి వెల్లడించారు. విపత్తు ప్రాంతాల్లో సహాయక చర్యలు యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయి. నేపాల్ సైన్యం, పోలీసులు, విపత్తు నిర్వహణ బృందాలు హెలికాప్టర్లు, డ్రోన్ల సహాయంతో గాలింపు చేపడుతున్నాయి. ఇప్పటివరకు వందలాది మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అయితే భారీ బురద, దెబ్బతిన్న రహదారులు, కొనసాగుతున్న వర్షాలు సహాయక చర్యలకు తీవ్ర ఆటంకంగా మారుతున్నాయి. అనేక ప్రాంతాల్లో శిథిలాల కింద ఇంకా ప్రజలు చిక్కుకుని ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు. ఈ విపత్తు ప్రభావం నేపాల్‌కే పరిమితం కాలేదు. సరిహద్దు అవతల టిబెట్‌లో కూడా ప్రాణనష్టం సంభవించింది. చైనా అధికారులు వందలాది సహాయక సిబ్బందిని రంగంలోకి దించారు. ఐక్యరాజ్యసమితి, రెడ్ క్రాస్, పలు దేశాలు అత్యవసర సహాయం అందించేందుకు ముందుకొచ్చాయి. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ సహాయక చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించగా, నేపాల్ ప్రభుత్వం అంతర్జాతీయ సహకారం కోరుతోంది.

ఇదిలా ఉండగా, శాస్త్రవేత్తలు మరో ప్రమాదంపై హెచ్చరిస్తున్నారు. హిమనదం కూలిన ప్రాంతంలో నదీ ప్రవాహాన్ని అడ్డుకుంటూ భారీ మట్టి, రాళ్ల అడ్డంకి ఇంకా కొనసాగుతోందని, అది ఒక్కసారిగా తెగిపోతే రెండోసారి వరదలు సంభవించే అవకాశం ఉందని పేర్కొన్నారు. దీంతో నేపాల్‌తో పాటు భారత సరిహద్దు రాష్ట్రాలైన బీహార్, ఉత్తరప్రదేశ్‌లలోనూ అప్రమత్తత ప్రకటించారు. వాతావరణ మార్పుల ప్రభావంతో హిమాలయ ప్రాంతంలో హిమానీనదాలు వేగంగా కరుగుతున్నాయని, ఇలాంటి విపత్తుల ముప్పు భవిష్యత్తులో మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. గ్లేసియర్‌ల అస్థిరత, తీవ్రమైన వర్షాలు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు కలిసి హిమాలయ ప్రాంతాన్ని ప్రమాదకర మండలంగా మారుస్తున్నాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఈ నేపాల్ విపత్తు ప్రపంచానికి మరోసారి ప్రకృతి హెచ్చరికగా నిలిచిందని పర్యావరణ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం నేపాల్ అంతటా విషాదఛాయలు అలుముకున్నాయి. గల్లంతైన వారి కోసం కుటుంబ సభ్యులు ఆందోళనగా ఎదురుచూస్తుండగా, సహాయక బృందాలు శిథిలాల మధ్య ప్రాణాలతో బయటపడిన వారిని వెతికే ప్రయత్నాలు కొనసాగిస్తున్నాయి. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతుండటంతో దేశవ్యాప్తంగా ఆందోళన నెలకొంది. ఈ విపత్తు హిమాలయ ప్రాంత చరిత్రలో అత్యంత విషాదకర ప్రకృతి వైపరీత్యాల్లో ఒకటిగా నమోదు కానుంది.

# మంగళగిరిలో మోడరన్ రైతు బజార్..



అనంతరం మోడరన్ రైతు బజార్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ప్రాజెక్టు నమూనా చిత్రాలను పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు.

**ఆధునిక హంగులతో మంగళగిరిలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఏర్పాటు**

మంగళగిరి ప్రజలు, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మంత్రి లోకేష్ మోడరన్ రైతు బజార్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. 5.90 ఎకరాల విస్తీర్ణంలో, అరబిందో ఫార్మా ట్రస్ట్ సీఎస్ఆర్ నిధులు రూ.18.55 కోట్ల వ్యయంతో ఈ రిటైల్‌డహోల్ సేల్ కూరగాయల మార్కెట్ ను నిర్మించనున్నారు. ఆధునిక సౌకర్యాలతో పరిశుభ్రంగా, వినియోగదారులకు అనుకూలంగా, పర్యావరణహితంగా ఉండేలా ఈ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను ఏర్పాటుచేయనున్నారు. మొత్తం నిర్మాణ విస్తీర్ణం 71,925 చదరపు అడుగులు. రిటైల్ మార్కెట్ లో కూరగాయల విక్రయాల కోసం 102 స్టాళ్లు, పండ్లు, పూల విక్రయాల కోసం 54 ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటు చేస్తారు. ఇతర రకాల వస్తువుల కోసం మొత్తం 60 షాపులు ఏర్పాటుచేస్తారు. హోల్ సేల్ మార్కెట్ లో అన్ లోడింగ్ ప్లాట్ ఫామ్స్ 18, కూరగాయల షాపులు 23 ఉండనున్నాయి. కోల్డ్ స్టోరేజీ, వెజిటబుల్ వాష్ ఏరియాస్, అడ్మిన్, మెయింటెనెన్స్ ఏరియాస్, క్యాంటీన్, మరుగుదొడ్లు నిర్మించనున్నారు. సరుకులు తరలించే వాహనాలు, టూ వీలర్స్, ఫోర్ వీలర్స్ కోసం పార్కింగ్ సౌకర్యం కల్పించనున్నారు.ఈ కార్యక్రమంలో అరబిందో ఫార్మా ట్రస్ట్ వైస్ ప్రెసిడెంట్ జీ.భీముడు, ఎంటీఎంసీ కమిషనర్ షేక్ అలీమ్ బాషా, పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీ దేవి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు గుత్తికొండ ధనుంజయరావు, గుంటూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మంగళగిరి పట్టణ టీడీపీ అధ్యక్షుడు పడవల మహేష్, రూరల్ అధ్యక్షుడు పల్లబోతుల శ్రీనివాసరావు, తాడేపల్లి పట్టణ టీడీపీ అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు, దుగ్గిరాల మండల టీడీపీ అధ్యక్షురాలు కేశంనేని అనిత పాల్గొన్నారు.

## హెచ్‌పీవీ వ్యాక్సిన్ పంపిణీలో ఆంధ్రప్రదేశ్ 98.47% పురోగతి

మంత్రి తెలిపారు.

**కొత్తగా 14 ఏళ్లు నిండిన బాలికలకు కూడా..**

ఇప్పటికే గుర్తించిన బాలికలకు ఆగస్టు చివరి నాటికి టీకా పంపిణీ పూర్తి చేయాలని కేంద్రం సూచించిందని మంత్రి తెలిపారు. రాష్ట్రం 98.47 శాతం పురోగతి సాధించడం విశేషమన్నారు. కొన్ని రాష్ట్రాల్లో పంపిణీ శాతం తక్కువగా ఉండటంతో గడువును డిసెంబరు 31 వరకు కేంద్రం పొడిగించిందని చెప్పారు.కొత్తగా 14 ఏళ్లు నిండిన బాలికలకు కూడా హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందించేందుకు కేంద్రం త్వరలో రాష్ట్రానికి 1,90,890 డోసులు పంపనుందని తెలిపారు. అర్హులైన బాలికలు తమ తల్లిదండ్రులతో కలిసి సమీపంలోని పీహెచ్‌సీ లేదా అర్బన్ హెల్త్ సెంటర్‌కు వెళ్లి టీకా తీసుకోవాలని అధికారులు సూచించారు.హెచ్‌పీవీ వ్యాక్సిన్ పంపిణీలో రాష్ట్రం సాధిస్తున్న పురోగతిని అనుసరించి కేంద్రం రాష్ట్రానికి ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి తెలిపారు. వ్యాక్సిన్ కార్యక్రమం ప్రారంభమైనప్పటి నుంచి రెండు దఫాల్లో రాష్ట్రానికి 3,81,780 డోసులు అందాయని చెప్పారు. డిసెంబరు 31 అనంతరం హెచ్‌పీవీ వ్యాక్సినేషన్‌ను రొటీన్ ఇమ్యునైజేషన్ కార్యక్రమంలో భాగంగా కొనసాగించనున్నట్లు తెలిపారు.

**ఎలాంటి రియాక్షన్ కేసులు నమోదు కాలేదు**

టీకా పొందిన 3.40 లక్షల మంది బాలికల్లో ఇప్పటివరకు ఎలాంటి రియాక్షన్ కేసులు నమోదు కాలేదని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ చక్రధర్‌బాబు తెలిపారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ కీలకపాత్ర పోషిస్తుందని, ఇది అత్యంత ప్రభావవంతమైనదే కాక సురక్షితమైనదని పేర్కొన్నారు.

టీకా ఇచ్చిన అనంతరం బాలికలను 30 నిమిషాల పాటు వైద్య సిబ్బంది పర్యవేక్షణలో ఉంచుతున్నట్లు తెలిపారు. కోల్డ్‌చైన్ సదుపాయం ఉన్న పీహెచ్‌సీలు, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో వ్యాక్సిన్ అందిస్తున్నట్లు వివరించారు. గార్డాసిల్-4 క్వాడ్రివాలెంట్ హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను సింగిల్ డోస్ విధానంలో 0.5 మి.లీ. మోతాదుగా ఎడమ పైభుజంలో ఇంట్రామస్క్యులర్‌గా ఇస్తున్నట్లు చెప్పారు.

**జిల్లాల వారీగా టీకా సాధన**

100 శాతం, అంతకంటే ఎక్కువ: అనకాపల్లి (103.93%), బాపట్ల (103.54%), చిత్తూరు (102.15%), కాకినాడ (103.51%), కోనసీమ (104.12%), కృష్ణా (103.52%), కర్నూలు (100.72%), మార్కాపురం (112.64%), నంద్యాల (101.83%), ఎన్‌టీఆర్ (100.58%), పల్నాడు (103.49%), పార్వతీపురం మన్యం (101.51%), తిరుపతి (103.67%), వైఎస్సార్ (105.00%).90--99.99 శాతం: అనంతపురం (94.57%), అన్నమయ్య (95.81%), తూర్పుగోదావరి (99.52%), ఏలూరు (94.30%), ప్రకాశం (96.45%), శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు (95.22%), శ్రీ సత్యసాయి (96.37%), శ్రీకాకుళం (98.12%), విశాఖపట్నం (92.31%), విజయనగరం (98.84%), పశ్చిమగోదావరి (99.19%).

**90 శాతం కంటే తక్కువ:** అల్లూరి సీతారామరాజు (54.51%), గుంటూరు (87.20%), పోలవరం (73.68%).

## తమిళనాడులో రూ.164 కోట్ల భవనాల ప్రారంభం




చెన్నై, ఆగస్టు 27 **రాజధాని వాయిస్** : తమిళ నాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ బుధవారం రాష్ట్ర సచివాలయంలో పోలీసు శాఖ, అగ్నిమాపక మరియు రక్షణ సేవల శాఖల కోసం కొత్తగా నిర్మించిన భవనాల ను ప్రారంభించారు. మొత్తం రూ.164. 64 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ భవనా లు ఆయా శాఖల సేవలను మరింత సమ ర్థవంతంగా అందించేందుకు దోహదపడనున్నాయి. పోలీసు శాఖ ఆధ్వర్యంలో రూ.127.76 కోట్ల వ్యయంతో నిర్మించిన భవనాలను సీఎం జోసెఫ్ విజయ్ ప్రారంభించారు. ఆధునిక సౌకర్యాలతో నిర్మించిన ఈ భవనాలు పోలీసు శాఖ పరిపాలన, శిక్షణ మరియు సేవల సామర్థ్యాన్ని పెంచేందుకు ఉపయోగపడతాయని అధికారులు తెలిపా రు.అగ్నిమాపక మరియు రక్షణ సేవల శాఖ కోసం రూ.36.88 కోట్లతో నిర్మించిన భవనాలను కూడా ముఖ్యమంత్రి ప్రారంభించారు. అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించేందుకు అవసరమైన మౌలిక వసతులను ఈ నిర్మాణాల్లో కల్పించినట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రజలకు మెరుగైన భద్రతా సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం నిరంతరం మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు. శాఖల పనితీరును మరింత బలోపేతం చేసే దిశగా ఈ ప్రాజెక్టులు కీలకంగా మారనున్నాయని తెలిపారు.అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజా సేవల నాణ్యత పెంపునకు అవసరమైన సదుపాయాల కల్పన కొనసాగుతుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర భద్రత, విపత్తు నిర్వహణ వ్యవస్థలను మరింత బలోపేతం చేయడంలో ఈ కొత్త భవనాలు ముఖ్యపాత్ర పోషించనున్నాయని అధికారులు అభిప్రాయపడ్డారు. కొత్త భవనాల ప్రారంభంతో పోలీసు శాఖ, అగ్నిమాపక శాఖల కార్యకలాపాలకు మరింత ఊతం లభించనుంది. ప్రజలకు వేగవంతమైన, సమర్థవంతమైన సేవలు అందించేందుకు ఈ మౌలిక వసతులు ఉపయోగపడతాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.

# అమరావతి నిర్మాణ పనులపై సీఎం సమీక్ష



రామరాజు తదితర ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాజధాని నిర్మాణానికి సంబంధించిన వివిధ అంశాలపై అధికారులు ముఖ్యమంత్రికి వివరాలు అందించారు.అమరావతిలో చేపడుతున్న రహదారులు, ప్రభుత్వ కార్యాలయ సముదాయాలు, మౌలిక సదుపాయాలు, డ్రైనేజీ వ్యవస్థలు, ప్రజా అవసరాల ప్రాజెక్టుల పురోగతిని సమావేశంలో సమీక్షిం చారు. ఇప్పటికే ప్రారంభమైన పనులు ఏ దశలో ఉన్నాయనే అంశంపై అధికారులు నివేదికలు సమర్పించారు. పనుల నాణ్యతతో పాటు నిర్ణీత గడువులో పూర్తి చేసే అంశంపై కూడా ప్రత్యేకంగా చర్చ జరిగింది. అలాగే నిర్మాణ పనులను చేపడుతున్న కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులతో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రాజెక్టుల అమలులో ఎదురవు తున్న సమస్యలు, సాంకేతిక అంశాలు, నిధుల వినియోగం, పనుల వేగవంతం వంటి అంశాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. పనులు మరింత వేగంగా ముందుకు సాగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.రాజధాని అమరావతి రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర బిందువుగా మారాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని సమావేశంలో పేర్కొన్నారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో రాజధానిని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని అధికారులు వివరించారు. నిర్మాణ పనుల విషయంలో ఎలాంటి జాప్యం లేకుండా అధికారులు, కాంట్రాక్ట్ సంస్థలు సమన్వయంతో పనిచే యాలని ముఖ్యమంత్రి సూచించినట్లు సమాచారం. అమరావతి నిర్మాణం రాష్ట్ర భవిష్యత్తుకు అత్యంత కీలకమని సమావేశంలో అభిప్రాయపడిన ముఖ్యమంత్రి, ప్రాజెక్టుల అమలుపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాజధాని అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్ణీత లక్ష్యాలను సాధించాలని అధికారులకు స్పష్టం చేశారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు అమరావతి అభివృద్ధి ప్రక్రియకు మరింత ఊతమివ్వనున్నాయని అధికారులు పేర్కొన్నారు.

## నేపాల్ వరదలు: ఏపీ యాత్రికులపై లోకేష్ ఆరా

నలుగురు యాత్రికులు సురక్షితంగా ఉన్నట్లు గుర్తించినట్లు మంత్రికి వివరించారు. వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ మరిన్ని వివరాలు సేకరిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.అయితే కుప్పం ప్రాంతానికి చెందిన బాల సుబ్రహ్మణ్యం, అలాగే ఈషా ఫౌండేషన్ బృందానికి చెందిన శశికుమార్, రాజ్యలక్ష్మి ఆచూకీ ఇంకా లభించలేదని అధికారులు మంత్రికి నివేదించారు. వీరి కోసం నేపాల్‌లో కొనసాగుతున్న సహాయక చర్యలతో పాటు స్థానిక అధికారులతో సమన్వయం కొనసాగుతున్నట్లు వివరించారు. గల్లంతైన వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనలో ఉండటంతో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. గల్లంతైన యాత్రికుల ఆచూకీని గుర్తించేందుకు కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు కొనసాగించాలని మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. విదేశాంగ శాఖ, కేంద్ర విపత్తు నిర్వహణ సంస్థలు, నేపాల్ అధికారులతో సమన్వయం పెంచి సమాచారం సేకరించాలని సూచించారు. ప్రతి పరిణామాన్ని వెంటనే రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయాలని అధికారులకు స్పష్టం చేశారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో సురక్షితంగా ఉన్న యాత్రికులను వీలైనంత త్వరగా ఆంధ్రప్రదేశ్‌కు తరలించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కూడా మంత్రి ఆదేశించారు. ప్రయాణ ఏర్పాట్లు, వసతి, ఇతర అవసరాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. యాత్రికుల భద్రతే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని పేర్కొన్నారు. మంత్రి ఆదేశాల మేరకు ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి ఐటీ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్ మొత్తం పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. ఢిల్లీలోని ఏపీ భవన్ అధికారులు, కేంద్ర ప్రభుత్వ సంస్థలతో నిరంతర సమన్వయం కొనసాగిస్తూ యాత్రికుల క్షేమ సమాచారాన్ని సేకరిస్తున్నారు. గల్లంతైన ముగ్గురు యాత్రికుల ఆచూకీ త్వరలో లభించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపింది.

## డిమాండ్లపై ప్రభుత్వంతో జూనియర్ డాక్టర్ల తొలి విడత చర్చలు పూర్తి

**అమరావతి, ఆగస్టు27రాజధాని వాయిస్ :** జూనియర్ డాక్టర్ల (జూడా) డిమాండ్లపై రాష్ట్ర ప్రభుత్వం, జూడా ప్రతినిధుల మధ్య తొలి విడత చర్చలు జరిగాయి. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో గురువారం మంగళగిరిలో వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి వీరపాండ్యన్ అధ్యక్షతన సుమారు రెండు గంటలపాటు చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రభుత్వం ఎదుట జూడాలు ఆరు డిమాండ్లు ఉంచారు. వీటిలో ఐదు అంశాలపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం స్పష్టం చేసినట్లు తెలుస్తోంది.అయితే స్టైపెండ్ పెంపు అంశంపై మరోసారి చర్చలు జరుపుతామని జూడాల ప్రతినిధులకు ప్రభుత్వం హామీ ఇచ్చింది. నాన్ క్లినికల్ పోస్టుల భర్తీ విషయంలో జాతీయ వైద్య కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తామని ప్రభుత్వం తెలిపింది. ప్రత్యామ్నాయ విధానంలో ఇప్పటివరకు 11.05 శాతం పోస్టులను మాత్రమే భర్తీ చేసినట్లు వెల్లడించింది. ప్రొఫెసర్ల పదవి విరమణ వయస్సు పెంపుపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేసింది.జూనియర్ డాక్టర్లకు నిర్ణీత పని వేళలు అమలు చేయాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. వైద్య కళాశాలలు, ఆసుపత్రుల్లో కనీస సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. సీనియర్ రెసిడెంట్ల స్టైపెండ్ అంశాన్ని విడిగా పరిశీలిస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# ఒమ్మవరంలో 'రెండేళ్ల నమ్మకం' కార్యక్రమం

– ప్రజలతో మమేకమైన హోంమంత్రి అనిత
– అభివృద్ధి, సంక్షేమ పథకాలపై అవగాహన
– గడపగడపకూ వెళ్లి సమస్యలపై ఆరా
– ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు





**అనకాపల్లి రాజధాని వాయిస్ :** అనకాపల్లి జిల్లా ఎస్.రా యవరం మండలం ఒమ్మవరం గ్రామంలో 'రెండేళ్ల నమ్మకం -- అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత పాల్గొని గ్రామ ప్రజలను నేరుగా కలుసుకున్నారు. గడపగడపకూ వెళ్లి ప్రజల సమస్యలు, అవసరాలు తెలుసుకుంటూ ప్రభుత్వ కార్యక్రమా లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. వివిధ వర్గాల ప్రజలకు అందుతున్న సంక్షే మ పథకాల ప్రయోజనాలను వివరించడంతో పాటు వాటి అమలు పై అభిప్రాయాలను సేకరించారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువ కావడమే లక్ష్యమని తెలిపారు. హోంమంత్రి గ్రామంలోని పలువురు కుటుంబాలను సందర్శించి వారి యోగక్షే మాలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాల అమ లు, స్థానిక అవసరాలు, గ్రామ అభివృద్ధికి సంబంధించిన అంశా లపై ప్రజలతో చర్చించారు. ప్రజల సూచనలు, సమస్యలను అధికా రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఒమ్మవరం గ్రామ ప్రజలు హోంమంత్రి అనితకు ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా హారతులు ఇస్తూ ఆత్మీయంగా ఆహ్వానించారు. మహిళలు, యువత, వృద్ధులు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు.ప్రజల ఆదరణ తమకు మరింత బాధ్యతను పెంచుతుందని హోంమంత్రి పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అభివృద్ధి ఫలాలు ప్రతి ఇంటికీ చేరేలా కృషి చేస్తున్నామని తెలిపా రు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే దిశగా ప్రభుత్వం పనిచేస్తోం దని చెప్పారు. 'మీ ఆదరణ మా స్ఫూర్తి.. మీ సంక్షేమం మా సంక ల్పం' అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రజల్లో మంచి స్పందన పొందింది. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షే మ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో ఇటువ ంటి కార్యక్రమాలు కీలకంగా నిలుస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

# ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమానికి విశేష స్పందన

- ఎస్.ఎల్.గుడిపాడులో ప్రజలతో మమేకమైన మంత్రి
- సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై వివరణ
- రూ.40 లక్షల అభివృద్ధి పనులకు ప్రారంభం
- ప్రతి గ్రామం ప్రగతి బాటలో నడిపిస్తామని హామీ









**బాపట్ల రాజధాని వాయిస్ :** బల్లికురవ మండలం ఎస్.ఎల్. గుడిపాడు గ్రామంలో నిర్వహించిన "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు. గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, గ్రామీణాభి వృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భం గా మాట్లాడిన మంత్రి, రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాల ఫలితాలు ప్రజలకు చేరుతున్నాయని తెలిపారు. గ్రామాల అభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాల పెంపుదలే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు నిదర్శనమని అన్నారు. కార్యక్రమం అనంతరం గ్రామంలో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన అంతర్గత సిమెంట్ రహదారులు, పక్క కాలువలను మంత్రి ప్రారంభించారు. గ్రామ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. మెరుగైన రహదారులు, పారిశుద్ధ్య సదుపాయాలతో గ్రామాల రూపురేఖలు మారుతున్నాయని చెప్పారు. పాడి రైతులకు ఉపయోగపడే గోకులం షెడ్డును కూడా మంత్రి ప్రారంభించారు. పశుసంవర్ధక రంగాన్ని బలోపేతం చేయడం ద్వారా రైతుల ఆదాయం పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రైతుల సంక్షేమానికి అవసరమైన సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు.దాతల సహకారంతో ఏర్పాటు చేసిన నూతన నీటి శు ద్ధి కేంద్రాన్ని గ్రామస్తులకు అంకితం చేశారు. ప్రతి కుటుంబానికి స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యమని చెప్పారు. గ్రామాల్లో తాగునీటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని మంత్రి తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమతుల్యంగా అమలు చేస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రతి గ్రామం ప్రగతి బాటలో పయనించేలా మరింత పట్టుదలతో పనిచేస్తామని హామీ ఇచ్చారు.

# ప్రజా వినతులు స్వీకరించిన మంత్రి పార్థసారథి

– తాడిగడప క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్శనం
– సమస్యలను అడిగి తెలుసుకున్న మంత్రి
– అధికారులకు తక్షణ చర్యల ఆదేశాలు
– ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం





**తాడిగడప, ఆగస్టు 27 రాజధాని వాయిస్ :** రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి తాడిగడపలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలను కలుసుకుని వారి సమస్యలు, అవసరాలను ఓర్పుగా విన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. ప్రజలు సమర్పించిన వినతిపత్రాలను పరిశీలించిన మంత్రి, ప్రతి సమస్యకు సంబంధించిన వివరాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. భూ సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, మౌలిక సదుపాయాల కల్పన, రెవెన్యూ అంశాలు, ఇతర ప్రజా సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను నమోదు చేయించారు.వినతులపై స్పందించిన మంత్రి సంబంధిత శాఖల అధికారులతో నేరుగా మాట్లాడి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్హులైన వారికి ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాల ప్రయోజనాలు త్వరితగతిన అందేలా చూడాలని సూచించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రాకుండా అధికారులు బాధ్యతాయు తంగా పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి వినతిని ప్రాధాన్యతతో పరిశీలించి నిర్ణీత గడువులో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్తోందని మంత్రి అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే విధానాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజా దర్శన కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను శ్రద్ధగా విని వెంటనే స్పందించినందుకు మంత్రి కొలుసు పార్థసారథికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వర్ల రామయ్యకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు

- ఎమ్మెల్సీగా ఎన్నికైన వర్ల రామయ్యకు సత్కారం
- టీడీపీ జాతీయ కార్యాలయంలో మర్యాదపూర్వక భేటీ
- సుదీర్ఘ రాజకీయ సేవలను కొనియాడిన ఎమ్మెల్యే
- పార్టీ శ్రేణుల్లో హర్షాతిరేకం





**అమరావతి రాజధాని వాయిస్ :** తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, సీనియర్ నాయకుడు వర్ల రామయ్య గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ బూర్ల రామాంజనేయులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో ఎమ్మెల్సీగా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు వర్ల రామయ్యకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్సీ పదవికి ఆయన ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, పార్టీ కోసం చేసిన సేవలకు ఇది తగిన గుర్తింపుగా అభివర్ణించారు.వర్ల రామయ్య సుదీర్ఘ రాజకీయ అనుభ వం, ప్రజా సమస్యలపై ఆయనకున్న అవగాహన, తెలుగుదేశం పార్టీ బలోపేతానికి అందించిన సేవలను ఎమ్మెల్యే కొనియాడారు. పార్టీ పట్ల ఆయన చూపిన అంకితభావం, విశ్వసనీయత, క్రమశిక్షణ వల్లే ఈ గౌరవం దక్కిందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీగా ఆయన శాసన మండలిలో ప్రజా సమస్యలను సమర్థవంతంగా ప్రస్తావించి ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం లభించిందని అన్నారు. ఆయన అనుభవం రాష్ట్ర అభివృద్ధికి, పార్టీ బలోపేతానికి ఉపయోగపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.అనంతరం వర్ల రామయ్య, ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు కొద్దిసేపు పార్టీ వ్యవహారాలు, ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై ఆత్మీయంగా చర్చించారు. పార్టీ మరింత బలోపేతం కావడానికి అందరూ సమిష్టిగా పనిచేయాలని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కల్లూరి శ్రీనివాసరావు, గింజుపల్లి వెంకటేశ్వరరావు, అన్నాబత్తుని జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. వర్ల రామయ్య ఎమ్మెల్సీగా ఎన్నిక కావడం పట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఇన్నోవా కారు బోల్తా.. ఇద్దరి దుర్మరణం

**అనంతపురం, ఆగస్టు 27 రాజధాని వాయిస్ :** అనంతపురం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుని ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పో యారు. అతివేగంగా వెళ్తున్న ఇన్నోవా కారు అదుపుతప్పి బోల్తా పడటంతో ఈ విషాద ఘటన సంభవించింది. ప్రమాదంలో మరో ఇద్దరు తీవ్రంగా గాయపడగా, వారిని ఆసు పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనతో మృతుల కుటుంబాల్లో విషాదం నెలకొంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, రాయదుర్గం--అనంతపురం జాతీయ రహదారిపై బ్రాహ్మణపల్లి గ్రామ సమీపంలో గురువారం తెల్లవారుజామున సుమారు 3 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. వేగంగా ప్రయాణిస్తున్న ఇన్నోవా వాహనం ఒక్కసారిగా అదుపుతప్పి రోడ్డుపై పల్టీలు కొట్టింది. ప్రమాద తీవ్రతకు వాహనం పూర్తిగా ధ్వంసమై ంది.ఈ ప్రమాదంలో కళ్యాణ దుర్గం పట్టణానికి చెందిన రాఘవేం ద్ర, నాగరాజు తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందారు. వాహనంలో ఉన్న మరో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడగా, స్థానికులు వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని అత్యవసర చికిత్స కోసం అనంతపురంలోని ఆసుపత్రికి తరలించారు. ఘటన గురించి సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ప్రమాద స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో కొంతసే పు ట్రాఫిక్‌కు అంతరాయం కలగగా, పోలీసులు వాహనాల రాకపో కలను పునరుద్ధరించారు. ప్రాథమిక విచారణలో అతివేగమే ప్రమా దానికి ప్రధాన కారణంగా భావిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. రాత్రి వేళల్లో అధిక వేగంతో వాహనం నడపడం వల్ల డ్రైవర్ నియంత్రణ కోల్పోయి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. ప్రమాదా నికి సంబంధించిన ఇతర కోణాలపైనా విచారణ కొనసాగుతోంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని, ముఖ్యంగా జాతీయ రహదారులపై అతివేగంతో వాహనాలు నడపవద్దని అధికారులు సూచిస్తున్నారు. ఈ విషాద ఘటన మరోసారి రోడ్డు భద్రతపై అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని గుర్తు చేసింది.

# జగన్ గతంలో ఆవు కథ చెప్పేవారు.. ఇప్పుడు కోతి, పులి కథలు చెబుతున్నారు: మంత్రి పార్థసారథి



**రాజధాని వాయిస్ మంగళగిరి, ఆగస్టు 27 :** గత రెండేళ్లుగా బెంగళూరులో సేద తీరిన మాజీ ముఖ్యమంత్రి జగన్ కు అకస్మాత్తుగా ఇప్పుడు 'ఎల్ నినో' గుర్తుకు వచ్చిందా?" అని రాష్ట్ర గృహ నిర్మాణ, సమా చార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యలపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే, శాసనసభకు వచ్చి చర్చించాలే గానీ, సొంత మీడియా ముందు మాట్లాడటం సరికాదని హితవు పలికారు. మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్థసారథి మాట్లాడుతూ.. బీసీలు, రైతులపై జగన్ మొసలి కన్నీరు కారుస్తున్నా రని, ఆయన చెప్పే అబద్ధాలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని స్పష్టం చేశారు. జగన్ ఇదివరకు ఆవు కథ చెప్పేవారు, ఇప్పుడు కోతి, పులి కథలు చెబుతున్నారు అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు.గత ఐదేళ్ల పాలనలో కనీసం ఒక్క కరవు నివారణ చర్య కూడా చేపట్టని బలహీన ముఖ్యమంత్రి జగన్ అని పార్థసారథి విమర్శించారు. "బెంగళూరులో ఉన్న జగన్‌కు ఎల్ నినో గురించి తెలియకపోవచ్చు. కానీ ఇప్పుడు అకస్మాత్తుగా గుర్తుకు వచ్చింది. ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు కూటమి ప్రభుత్వం ముందునుంచే చర్యలు చేపట్టింది. ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులు, కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తక్కువ నీటితో అధిక దిగుబడినిచ్చే వరి వంగడాలను ప్రోత్సహిస్తున్నాం. వరి, మినుము, పత్తి వంటి పంటలకు తక్కువ ప్రీమియంతోనే బీమా చేయిస్తున్నాం" అని వివరించారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు చేసిన ద్రోహం, విధ్వంసం బయటపడుతుందనే భయంతోనే జగన్ అసెంబ్లీకి రావడం లేదని ఆరోపించారు.

**మండలిలో చర్చకు ఎందుకు రాలేదు?**రైతులపై అంత ప్రేమ ఉంటే, ఎల్ నినో అంశంపై శాసనమం డలిలో వైసీపీ ఎమ్మెల్సీలతో ఎందుకు చర్చకు పట్టుబట్టలేదని మంత్రి పార్థసారథి ప్రశ్నించారు. "విలువైన మండలి సమయాన్ని డిప్యూటీ ఛైర్మన్‌ను పొగడటానికే సరిపెట్టారు. నాలుగు గంటల పాటు కూటమి ప్రభుత్వంపై విషం చిమ్ముతూ, డిప్యూటీ ఛైర్మన్‌ను పొగిడేందుకు సమయాన్ని వృథా చేశారు. పత్రికా ప్రకటనలతో సానుభూతి చూపిస్తే సమస్యలు పరిష్కారం కావు" అని స్పష్టం చేశారు.

**బీసీలను మోసగించిన వ్యక్తి జగన్**

బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లను హైకోర్టు వ్యతిరేకిస్తే, దానిపై సుప్రీంకోర్టుకు వెళ్లి జగన్ ఎందుకు పోరాడలేదని పార్థసారథి నిలదీశారు. "జగన్ నిర్వాకం వల్ల 16,800 మంది బీసీలు పదవులు కోల్పోయారు. 1995లోనే చంద్రబాబు ప్రత్యేక చట్టం చేసి బీసీలకు 34% రిజర్వేషన్లు కల్పించారు. నామినేటెడ్ కాంట్రాక్టుల్లో బీసీలకు 50% రిజర్వేషన్లు ఇస్తానని అసెంబ్లీ సాక్షిగా మాట తప్పిన వ్యక్తి జగన్. నేతి బీరకాయలో నెయ్యి ఎంత నిజమో, జగన్ మాటలు కూడా అంతే. బీసీలపై అంత ప్రేమ ఉంటే ఒక్క బీసీకి అయినా వైస్ ఛాన్సలర్ పదవి ఇచ్చారా? అధికారంలో ఉన్నప్పుడు బీసీల భూములు కొట్టేశారు, వారిని నరికి చంపారు. ఇప్పుడు వారిపై ప్రేమ నటిస్తున్నారు" అని తీవ్రంగా విమర్శించారు.

**రాయలసీమకు చేసిందేమీ లేదు**

రాయలసీమ ప్రాజెక్టులకు జగన్ తన ఐదేళ్ల పాలనలో ఖర్చు పెట్టింది కేవలం రూ. 2,000 కోట్లు మాత్రమేనని, కానీ కూటమి ప్రభుత్వం రెండేళ్లలోనే రూ. 13,500 కోట్లు ఖర్చు చేసి, మరో రూ. 10,000 కోట్లు ఖర్చు పెట్టడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. "సొంత జిల్లా కడపలో స్టీల్ ప్లాంట్‌కు రెండుసార్లు కొబ్బరికాయ కొట్టారు కానీ ఒక్క ఇటుక కూడా పేర్చలేదు. నేడు కూటమి ప్రభుత్వం వచ్చాక పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పోలవరం పనులను జగన్ అటకెక్కించారు. మేము అధికారంలోకి వచ్చాక పనులు పూర్తిచేసి సెప్టెంబర్ 3 నాటికి ఉత్తరాంధ్రకు నీళు ఇస్తున్నాం" అని స్పష్టం చేశారు. మద్యం కేసులో అరెస్టులు కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ చేస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధిస్తోందని జగన్ దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

# మార్కాపురంలో దారుణం.. - హత్య చేసి పొలంలో పాతిపెట్టిన మహిళ..

అర్ధవీడు **రాజధాని వాయిస్** : మార్కాపురం జిల్లాలోని అర్ధవీడు మండల కేంద్రంలో మహిళ అదృశ్యం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వమని అడగడంతో ఓ మహిళ మరో మహిళను హత్య చేసింది. వివరాల్లోకి వెళ్తే.. పెద్దారవీడు మండలం ప్రగల్లపాడు గ్రామానికి చెందిన ఆదిలక్ష్మి (32) అదృశ్యమైనట్లు కుటుంబసభ్యులు జులై 21న పెద్దారవీడు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అదృశ్యం కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో ఆదిలక్ష్మి మరో మహిళకు అధిక వడ్డీకి రూ.50 లక్షలు ఇచ్చినట్లు పోలీసులు గుర్తించారు. ఆ దిశగా దర్యాప్తు చేపట్టగా హత్య విషయం వెలుగులోకి వచ్చింది. తనకు ఇచ్చిన డబ్బును తిరిగి ఇవ్వమని అడగడంతోనే ఆదిలక్ష్మిని హత్య చేసినట్లు నిందితురాలు అంగీకరించినట్లు తెలుస్తోంది. తనను ఇంటికి పిలిపించుకొని హత్య చేసి.. ప్లాస్టిక్ డబ్బాలో పెట్టి.. పొలంలో పాతిపెట్టినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. నిందితురాలు ఇచ్చిన సమాచారంతో మహిళను పాతిపెట్టిన పొలం పరిసరాలను కంభం సీఐ మల్లికార్జున, అర్ధవీడు ఎస్సై నాంచారయ్య, పోలీసు సిబ్బంది పరిశీలించారు. నిందితురాలితో పాటు ఆమె కుమారుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. క్లూస్ టీమ్, ఫోరెన్సిక్ బృందం సాయంతో మృతదేహాన్ని బయటకు తీసేందుకు పోలీసులు చర్యలు



## ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు
## రోడ్లపై వాహనాలు నిలపవద్దు ఎస్సై ఎం వాసు

**కారంపూడి. ఆగస్టు 27 రాజధాని వాయిస్ :** మండల కేంద్రమైన కారంపూడిలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్సై ఎం వాసు గురువారం తెలిపారు. బస్టాండ్ సెంటర్, చెక్ పోస్ట్ సెంటర్లో ట్రాఫిక్ సమస్య తలెత్తిందని సిబ్బందితో నియంత్రిస్తున్నట్లు తెలిపారు. వాహనదారులు రోడ్లపై వాహనాలను నిలపవద్దని సూచించారు. బస్టాండ్ సెంటర్ నుండి చెక్ పోస్ట్ సెంటర్ వరకు వ్యాపారస్తులు తమ షాపుల ముందు వాహనాలను నెలపకుండా చూసుకోవాలని అన్నారు. వాహనాలను రోడ్లపై నిలిపితే వారిపై కేసులు నమోదు చేస్తామని అన్నారు.

# బాపట్ల జిల్లాలో పోలీసుల ప్రత్యేక తనిఖీలు

- నిర్మానుష్య ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు
- పాడుబడిన భవనాలపై ప్రత్యేక నిఘా
- అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై దృష్టి
- ప్రజల భద్రతే లక్ష్యమంటున్న పోలీసులు





**బాపట్ల, ఆగస్టు 27 రాజధాని వాయిస్** జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ ఆదేశాల మేరకు బాపట్ల జిల్లా పోలీసులు విస్తృత స్థాయిలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ లక్ష్యంగా జిల్లాలోని నిర్మానుష్య ప్రాంతాలు, పాడుబడిన భవనాలు, అనుమానాస్పద ప్రదేశాల్లో ఈ తనిఖీలు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ పరిధుల్లో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించారు. నేర కార్యకలాపాలకు అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడ పరిస్థితులను పరిశీలించారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలు, అక్రమ కార్యక లాపాలపై నిఘా పెట్టారు. పాడుబడిన భవనాలు, ఖాళీ స్థలాలు, జనసంచారం తక్కువగా ఉండే ప్రాంతాల్లో పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. సామాజిక వ్యతిరేక శక్తులు ఇటువంటి ప్రాంతాలను ఆశ్రయించకుండా ముందస్తు చర్యలు తీసుకుంటు న్నట్లు అధికారులు తెలిపారు. అవసరమైన చోట్ల స్థానికుల నుంచి సమాచారం కూడా సేకరించారు. అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తులను ప్రశ్నించి వారి వివరాలను నమోదు చేశారు. చట్టవ్యతి రేక కార్యకలాపాలు, మాదకద్రవ్యాల రవాణా, ఇతర నేరాలకు సంబంధించిన సమాచారం ఏదైనా ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు సూచించారు. భద్రతా చర్యల్లో ప్రజల సహకారం కీలకమని పేర్కొన్నారు. నేరాల నియంత్రణలో భాగంగా ఇలాంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు తెలిపారు. ప్రజల్లో భద్రతాభావం పెంపొందించడంతో పాటు నేరస్థులపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలో శాంతిభద్రతలను మరింత బలోపేతం చేయడమే ఈ ప్రత్యేక తనిఖీల ప్రధాన ఉద్దేశమని అధికారులు స్పష్టం చేశారు. అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే డయల్-112 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. పోలీసులు ప్రజల భద్రత కోసం ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటారని తెలిపారు.

# మాదకద్రవ్యాలపై ఈగల్ టీమ్ అవగాహన

- ఎస్వీయూ స్టేడియంలో ప్రత్యేక కార్యక్రమం - యువతలో చైతన్యం పెంపొందించడమే లక్ష్యం
- మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై వివరణ - నేర సమాచారం అందించాలని పిలుపు

**తిరుపతి, ఆగస్టు 27రాజధాని వాయిస్ :** మాదకద్రవ్యాల వినియోగం మరియు అక్రమ రవాణాపై యువతలో అవగాహన పెంపొందించే లక్ష్యంతో తిరుపతి జిల్లా పోలీసులు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ ఆదేశాల మేరకు గురువారం ఎస్వీయూ స్టేడియంలోని వాలీబాల్ కోర్టులో ఈగల్ టీమ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల వినియోగం వల్ల వ్యక్తిగత, కుటుంబ మరియు సామాజిక జీవితాలపై కలిగే దుష్పరిణామాలను పాల్గొన్న వారికి వివరించారు. మత్తు పదార్థాలకు అలవాటు పడితే ఆరోగ్యం, విద్య, ఉపాధి అవకాశాలు దెబ్బతింటాయని అధికారులు హెచ్చరి ంచారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచి ంచారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు మరియు వినియోగాన్ని అరికట్టేందుకు పోలీసు శాఖ కఠిన చర్యలు చేపడుతో ందని అధికారులు తెలిపారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. విద్యార్థులు, క్రీడాకారులు తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. క్రీడలు, విద్య, సృజనాత్మక కార్యకలాపాల ద్వారా వ్యక్తిత్వ వికాసం సాధించవచ్చని వివరించారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. అవగాహన కార్యక్రమంలో మాదకద్రవ్యాల వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, చట్టపరమైన పరిణామాలు, కుటుంబాలపై పడే ప్రభావం వంటి అంశాలపై సమగ్రంగా వివరించారు. యువతలో చైతన్యం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, విద్యార్థులు, కోచ్‌లు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈగల్ టీమ్ పిలుపునిచ్చింది. ప్రజల సహకారంతోనే మాదకద్రవ్యాల నిర్మూలన సాధ్యమవుతుందని అధికారులు పేర్కొన్నారు.




# గుండాలపేట గ్రామస్తులతో ఎమ్మెల్యే మాధవి భేటీ



**విజయనగరం, ఆగస్టు 27 రాజధాని వాయిస్ :** డెంకాడ మండలం గుండాలపేట గ్రామానికి చెందిన సుమారు 100 మంది గ్రామస్తులు నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం మాధవిని కలిసి తమ సమస్యలను వివరించారు. గ్రామంలో నెలకొన్న గృహ, రెవెన్యూ సంబంధిత ఇబ్బందులను ఆమె దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఎస్సీ కాలనీలో అనేక ఇళ్లు శిథిలావస్థకు చేరుకున్నా యని గ్రామస్తులు వివరించారు. పాత ఇళ్లలో నివసించడం ప్రమాదక రంగా మారిందని, పలువురు కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ప్రభుత్వం నుంచి తగిన సంఖ్యలో పక్కా గృహాలు మంజూరు కాలేదని, అర్హులైన కుటుంబాలకు గృహాలు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు .అదేవిధంగా గ్రామంలో కొనసాగుతున్న రెవెన్యూ సమస్య లను కూడా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. భూములకు సంబం ధించిన వివిధ సమస్యలు పరిష్కారం కాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. గ్రామస్తుల వినతులను ఎమ్మెల్యే లోకం మాధవి శ్రద్ధగా విన్నారు. ప్రతి సమస్యను ఓపికగా తెలుసుకుంటూ ప్రజలతో మాట్లాడారు. ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రాధాన్యత అని పేర్కొంటూ సంబంధిత అంశాలపై పూర్తి వివరాలు సేకరించారు. సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రజలకు న్యాయం జరిగేలా నిరంతరం పర్యవేక్షిస్తామని పేర్కొన్నారు. గ్రామస్తుల సమస్యలను నేరుగా తెలుసుకుని స్పందించిన ఎమ్మెల్యేకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న లోకం మాధవి ప్రజాప్రతినిధిగా మంచి గుర్తింపు పొందుతున్నారని స్థానికులు అభిప్రాయపడ్డారు



# కరవుపై డ్రామాలు ఆపి వాస్తవాలు చూడండి
# జగన్‌కు కాల్వ శ్రీనివాసులు హితవు

**మంగళగిరి రాజధాని వాయిస్ :** రాయలసీమలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితులను అడ్డం పెట్టుకుని వైసీపీ అధినేత జగన్ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు తీవ్రంగా విమర్శించారు. గురువారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. సీమ ప్రయోజనాలను ఏనాడూ పట్టించుకోని జగన్, ఇప్పుడు కరవుపై డ్రామాలు ఆడుతున్నారని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా వాస్తవాలు గ్రహించాలని హితవు పలికారు. తమ ఐదేళ్ల పాలనలో రూ. 12 లక్షల కోట్ల బడ్జెట్‌లో రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు జగన్ ప్రభుత్వం కేవలం రూ. 2,000 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని కాల్వ ఆరోపించారు. మరోవైపు, 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం రూ. 12,441 కోట్లు ఖర్చు చేసిందని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం రెండేళ్లలో రూ. 13,500 కోట్లకు పైగా ఖర్చు చేసిందని వివరించారు. ఈ బడ్జెట్‌లో మరో రూ. 10,014 కోట్లు కేటాయించిందని వివరించారు. గత జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 365 ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 198 ప్రాజెక్టులను ప్రీ-క్లోజర్ చేస్తే, అందులో 102 ప్రాజెక్టులు ఒక్క రాయలసీమలోనే ఉన్నాయని కాల్వ శ్రీనివాసులు గుర్తుచేశారు. హంద్రీనీవా విస్తరణ, వేదవతి, గుండ్రేవులు, హెచ్ఎల్‌సీ కాలువ ఆధునికీకరణ వంటి కీలక ప్రాజెక్టులను రద్దు చేసి జగన్ రాయలసీమకు తీరని ద్రోహం చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హంద్రీనీవాకు ఇప్పటికే రూ. 3,850 కోట్లు ఖర్చు చేసిందని, ఈ ఏడాది మరో రూ. 1,180 కోట్లు కేటాయించామని తెలిపారు. జగన్ రద్దు చేసిన మడకశిర బ్రాంచ్ కెనాల్ పనులను తిరిగి ప్రారంభించామని స్పష్టం చేశారు. ప్రస్తుత కరవు ప్రపంచవ్యాప్త సమస్య అని, ఎల్‌నినో ప్రభావంతో దేశంలోని 12 రాష్ట్రాల్లోని 315 జిల్లాల్లో తీవ్ర పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. కృష్ణా జలాల విషయంలోనూ జగన్ ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నారని, 'తెలంగాణ నీళ్లు తోడేస్తుంటే బాబు మౌనం' అని సాక్షిలో, 'కృష్ణా జలాల్లో ఏపీ దోపిడి' అని నమస్తే తెలంగాణలో పరస్పర విరుద్ధ కథనాలతో ప్రాంతాల మధ్య చిచ్చుపెడుతున్నారని ఆరోపించారు. కృష్ణా నదీ యాజమాన్య బోర్డు నిబంధనల ప్రకారమే నీటి కేటాయింపులు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. చంద్రబాబు సమర్థ నీటి నిర్వహణ వల్లే గత ఏడాది నీటిని నిల్వ చేసుకుని ఈరోజు కొంత వెసులుబాటు కలిగిందని, 2027 జూలై వరకు తాగునీటి అవసరాలకు నీటిని నిల్వ చేస్తున్నామని తెలిపారు. ఈ కష్టకాలంలో రాజకీయాలు మాని, రైతులకు, ప్రజలకు అండగా నిలవాలని జగన్‌కు హితవు పలికారు.

# పల్నాడు ప్రమాద బాధితులకు రజిని నివాళి

మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి
ఆసుపత్రిలో భౌతికకాయాలకు నివాళులర్పణ
క్షతగాత్రులను పరామర్శించిన మాజీ మంత్రి
ప్రభుత్వ సహాయంపై విజ్ఞప్తి





**చిలకలూరిపేట,రాజధాని వాయిస్ :** పల్నాడు జిల్లాలో ఇటీవల జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన బాధితుల భౌతికకాయాలకు మాజీ మంత్రి విడదల రజిని గురువారం నివాళులర్పించారు. చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్న ఆమె మృతదేహాల వద్ద పుష్పాంజలి ఘటించి, అనంతరం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ ప్రమాదంలో ఒకే గ్రామానికి చెందిన పలువురు మృతి చెందడం అత్యంత విషాదకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. చిలకలూరిపేట మండలం వేలూరు గ్రామానికి చెందిన ఏడుగురు వ్యక్తులు ఒక కార్యక్రమానికి హాజరై తిరిగి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఒకే గ్రామానికి చెందిన ఇంతమంది అర్ధాంతరంగా మృతి చెందడం హృదయ విదారక ఘటనగా నిలిచిందని రజిని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలు ఎదుర్కొంటున్న బాధను మాటల్లో చెప్పలేమని అన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి, ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ విషాదాన్ని తట్టుకునే మానసిక ధైర్యాన్ని బాధిత కుటుంబాలకు భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. అలాగే ప్రమాదంలో గాయపడిన వారికి అత్యవసర వైద్య సేవలు అందించి వారి ప్రాణాలను కాపాడేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. బాధిత కుటుంబాలకు అవసరమైన ఆర్థిక, సామాజిక సహాయాన్ని ప్రభుత్వం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ క్లిష్ట సమయంలో ప్రభుత్వం బాధితులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని అన్నారు. అనంతరం చిలకలూరిపేటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లిన విడదల రజిని, ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న ఇద్దరు మహిళలు, ఒక బాలుడిని పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకుని, అవసరమైన మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. బాధితులు త్వరగా కోలుకుని సాధారణ జీవితంలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ ప్రమాదం జిల్లాలో తీవ్ర విషాదాన్ని నింపిందని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రోడ్డు భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. బాధిత కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటామని మాజీ మంత్రి రజిని హామీ ఇచ్చారు.

# మహిళల భద్రతపై పోలీసుల అవగాహన కార్యక్రమం

- కలమల్ల పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక సమావేశం
- భద్రతా చర్యలపై మహిళలకు సూచనలు
- డయల్-112, శక్తి యాప్ వినియోగంపై వివరాలు
- సమస్యలు ఎదురైతే వెంటనే ఫిర్యాదు చేయాలని సూచన



**కడప, ఆగస్టు 27 రాజధాని వాయిస్ :** మహిళల భద్రత, రక్షణకు ప్రభుత్వం మరియు పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని అధికారులు తెలిపారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఎర్రగుంట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ విశ్వనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం కలమల్ల పోలీస్ స్టేషన్‌లో మహిళల భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలపై జరిగే వేధింపులు, సైబర్ నేరాలు, మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని అధికారులు వివరించారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా భయపడకుండా పోలీసులను సంప్రదించాలని సూచించారు. మహిళల రక్షణ కోసం అమలులో ఉన్న చట్టాలు, ప్రభుత్వ చర్యల గురించి కూడా అవగాహన కల్పించారు. అదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో డయల్-112 సేవలను వినియోగించే విధానాన్ని వివరించారు. మహిళల భద్రత కోసం రూపొందించిన 'శక్తి' యాప్ ఉపయోగాలు, దానిని మొబైల్ ఫోన్‌లో ఎలా వినియోగించుకోవాలో ప్రదర్శించి వివరించారు. ప్రమాదకర పరిస్థితుల్లో ఈ యాప్ ద్వారా వెంటనే పోలీసులకు సమాచారం చేరవేయవచ్చని తెలిపారు. సామాజిక మాధ్యమాల ద్వారా జరిగే మోసాలు, వేధింపులపై కూడా మహిళలకు సూచనలు చేశారు. వ్యక్తిగత వివరాలను అపరిచితులతో పంచుకోవద్దని, అనుమానాస్పద కాల్స్ లేదా సందేశాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. మహిళలు విద్య, ఉపాధి, సామాజిక రంగాల్లో ధైర్యంగా ముందుకు సాగేందుకు భద్రత అత్యంత కీలకమని అధికారులు పేర్కొన్నారు. మహిళల భద్రత కోసం పోలీసు శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళలు, స్థానిక ప్రజలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. మహిళల భద్రతపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. మహిళలు తమ హక్కులు, భద్రతా సేవలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు.

PRINTED, PUBLISHED AND OWNED BY PAGALA PURNA CHANDRA RAO. MUTUKURU (POST) DURGI MANDAL MACHERLA CONSTITUENCY. PALNADU DISTRICT.AP.DOOR N0 0-004 PINCODE 522612 PHONE NUMBER 9030343195. PRINTED AT SRI KANAKA BHARGAV OFF-SET PRINTERS. MAIN ROAD ANJANEYA COLONY REDDYPALEM GUNTUR 522009 ANDHRA PRADESH . EDITOR :PAGALA PURNA CHANDRA RAO
RNI NO :APTEL/2023/90201PHONE NUMBER : 9030343195.EMAIL. rajadhanivoicedaily@gmail.com